## అర్హులైన నిరుపేదలకు పెన్షన్లు రేషన్ కార్డులను వెంటనే

# మంజూరు చేయాలి

- బిజెపి ఓబిసీ జాతీయమీడియా సెల్ కోఆర్డినేటర్ కె.వి.రంగాకిరణ్
- ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందచేత
- ఉపాధి హామీ కూలీలకు కేంద్రప్రభుత్వ పథకాలపై అవగాహన



**శామ్, మే 02(కెరటం ప్రతినిధి)**

అర్హులైన నిరుపేదల అందరికీ పెన్షన్లను, నూతన రేషన్ కార్డులను డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే మంజూరు చేయాలని బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ మీడియా కోఆర్డినేటర్ కెవి రంగా కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుజాతనగర్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు భూక్య రాజేష్ నాయక్ నేతృత్వంలో మండలంలో అర్హులైన నిరుపేదలకు పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు, డబల్ బెడ్ రూమ్ మంజూరు, స్థానిక సమస్యలపై సుజాతనగర్ మండల ఎండిఓ కార్యాలయంలో సూపర్డెంట్ యాకూబ్‌కు, తహసీల్దార్ సునీల్ కుమార్ రెడ్డికి వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా రంగా కిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామి మీని ఇంతవరకు నెరవేర్చలేదని, 57 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ మంజూరు చేస్తానని కేసీఆర్ ఇచ్చిన హామీ బుట్టదాకలు అయిందని అన్నారు. అదేవిధంగా సుజాతనగర్ మండలంలోని సర్వారం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకంలో భాగంగా పనిచేస్తున్న గ్రామస్తులను కలుసుకొని కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కె.వి.రంగా కిరణ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిధులు పక్కదారి పట్టకుండా కేంద్ర ప్రభుత్వమే లబ్ధిదారుల అకౌంట్లో జమ చేసే ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, ఇ శ్రమ్, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి ఇన్సూరెన్స్ పథకం, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ కన్వీనర్ నరేంద్రబాబు, చుంచుపల్లి మండల అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెరువు శ్రీనివాస్ రావు ,జిల్లా కోశాధికారి జల్లారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.








## కోర్టు భవన సముదాయాలను

# పరిశీలించిన జిల్లా జడ్జి

**శామ్, మే 02(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నూతనంగా జాయిన్ అయినా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం కోర్టు భవన సముదాయాలలోని కోర్టు హాల్‌ను, కోర్టుల స్టాఫ్ రూమ్‌లను, లైబ్రరీహాల్‌ను జడ్జిల భవనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనిత వాణికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, ఉపాధ్యక్షుడు దుంద్ర రమేష్, ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, సహాయ కార్యదర్శి కాసాని రమేష్, లైబ్రరీ సెక్రెటరీ యాస యుగంధర్, ట్రెజరర్ సంతోష్ లాల్ సాహు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి.లక్ష్మి, న్యాయశాఖ అధ్యక్షుడు రామిశెట్టి రమేష్ మల్లికార్జున్, పలు కోర్టుల సూపరింటేండెంట్‌ట్లు, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



## పీవీకే 5గని మేనేజర్‌ని కలిసిన రజాక్

**శామ్, మే 02(కెరటం ప్రతినిధి)**

పీవీకే 5గని యందు గత కొంతకాలంగా కార్మికులకు మ్యాన్ రైడింగ్ సౌకర్యం కల్పించాలని గుర్తింపు సంఘం విజ్ఞప్తి మేరకు గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ మ్యాన్ రైడింగ్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టి పనులు చేపిస్తున్నారు. ఈ విషయమై టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ రజాక్ మ్యాన్ రైడింగ్‌ను త్వరగా పూర్తి చేసి కార్మికులకు అందుబాటులోకి తీసుకు రావాలని గని మేనేజర్‌తో చర్చించడం జరిగినది. వెంటనే స్పందించిన మేనేజర్ మ్యాన్ రైడింగ్ ప్రిపరేషన్ పనులు దగ్గర పడ్డాయాని త్వరలో మ్యాన్ రైడింగ్ ఎరెక్షన్ పనులు పూర్తి చేసి కార్మికులకు మ్యాన్ రైడింగ్ అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఈద్ మిలాప్

**శామ్, మే 02(కెరటం ప్రతినిధి)**

చుంచుపల్లి మండలం గౌతమ్‌పూర్‌లో ఈద్ మిలాప్ కార్యక్రమం రామవరం రుద్రంపూర్ శాఖ అధ్యక్షురాలు ఫాతిమా రజాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. పండుగ ఆనందం సంబరాలు అందరితో కలిసి పంచుకోవాలని, పండుగలను కులమతాలకు అతీతంగా ఒకరి పండుగలను మరొకరు గౌరవించుకుంటూ కలిసిమెలిసి ఆనందాలను పంచుకోవాలి తెలిపారు. ఈద్ మిలాప్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిమత ఇస్లాం హింద్ మహిళా జిల్లా అధ్యక్షురాలు పర్వీన్హా మాట్లాడుతూ మానవ జీవిత మర్మాన్ని వివరించే ఖురాన్ గ్రంథం అవతరణ ప్రారంభం అయిన నెల రంజాన్ మాసం అని, ఈ గ్రంథం మానవులందరికీ కోసం అవతరించిందన్నారు. మనమందరం పరస్పరం సోదరులమని, మానవులందరు ఒకే జంట ఆదాం హవ్వాల సంతానం అని తెలిపారు. పరస్పరం ప్రేమానురాగాలు పంచుకోవాలని, మనుషులను ప్రేమాను రాగాలతో కలిపి ఉంచేదే మతం అని, మన కోసం మనం బతకడం కాదని, పరుల కోసం బతకడం లోనే బతుకుకు అర్థం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వీన్, షైన్ ఆజ్, సత్యవతి, లక్ష్మి, పర్వీనాలి, ఏఎన్ఎంలు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణలో బీసీలకు అన్యాయం

- మొక్కుబడిగా రాష్ట్ర క్యాబినెట్లో ముగ్గురే బీసీ మంత్రులు
- బీసీ జనాభా దామాషా ప్రకారం కేటాయింపులు జరగాలి
- తెలంగాణలో బీసీలు మరో పోరాటానికి సిద్ధం కావాలి
- బీసీలకు తగిన గుర్తింపు ఇచ్చిన బిజెపిని అధికారంలోకి తేవాలి
- ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు గౌడ్
- బిజెపి ఓబీసీ మోర్చా భద్రాచలం నియోజవర్గం సమావేశం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కుంజ సత్యవతి



**శామ్, మే 02(కెరటం ప్రతినిధి)**

తెలంగాణలో బీసీలకు అన్యాయం జరుగుతోందని, మొక్కుబడిగా ముగ్గురే బీసీ మంత్రులను క్యాబినెట్లో అవకాశం కల్పించారని, బీసీ జనాభా దామాషా ప్రకారం కేటాయింపులు జరగాలని, అందుకు తెలంగాణలో బీసీలు మరో పోరాటానికి సిద్ధం కావాలని, బీసీలకు తగిన గుర్తింపు ఇచ్చిన బిజెపిని అధికారంలోకి తేవాలని ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు గౌడ్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం బిజెపి ఓబీసీ మోర్చా భద్రాచలం నియోజవర్గం సమావేశం గిరిజన అభ్యుదయ భవనం భద్రాచలంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు గౌడ్, రాష్ట్ర కార్యదర్శి కుంజ సత్యవతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల నాగేశ్వరావు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన నాటి నుండి బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగలేదని, అత్యధిక శాతం ఉన్న బీసీలను దామాషా ప్రకారం వారికి రావలసిన కేటాయింపులు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో త్యాగం, అమరులయింది బలహీన వర్గాలు వారికి తగిన గుర్తింపు ఇవ్వకపోగా ఈనాడు తెలంగాణలో మెజార్టీ వర్గాలకు రాజ్యాధికారి ఫలాలు దక్కకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని తెలియజేశారు. రాష్ట్ర క్యాబినెట్లో ముగ్గురు బీసీ మంత్రులు మొక్కుబడిగా ఇచ్చి బీసీలకు వారి జనాభా దామాషా ప్రకారం మంత్రి పదవులు ఇవ్వకుండా తీరని అన్యాయం చేశారని, రాబోయే రోజుల్లో తెలంగాణలో బీసీలు మరో పోరాటం చేయుటకు సిద్ధం కావాలని, బీసీలకు రాజ్యాధికారం వచ్చేవరకు ఐకమత్యంతో బీసీల పార్టీ అయినా బిజెపిను గెలిపించాలని, డబల్ ఇంజనీర్ సర్కార్ వచ్చేవరకు తెలంగాణలో బీసీలకు తగిన న్యాయం జరగదని డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థులకు ఈనాటి వరకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోగా, వారికి రావలసిన వాటా వారికి దక్కే విధంగా బిజెపి ద్వారానే సాధ్యమవుతుందని దిమా వ్యక్తం చేశారు . బిజెపి అంటే ప్రధాన నుండి రాష్ట్ర అధ్యక్షుడు వరకు బీసీలను గుర్తించిన ఏకైక పార్టీ బిజెపి అని ఈరోజు తెలంగాణలో బీసీలకు తగిన గుర్తింపు ఇచ్చిన బిజెపిను ప్రభుత్వం రావాలని బడుగు బలహీన వర్గాలు కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో తెలంగాణలో గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగర వేయటం ఖాయమని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్ష వహించిన ఓబిసి భద్రాచలం పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి వెంకటేశ్వర్లు, ఓబిసి జిల్లా సెక్రెటరీలు పొదిలి చెన్నకేశవ్, శ్రీనివాస్ గౌడ్, పినపాక అసెంబ్లీ కన్వీనర్ పున్నాం బిక్షపతి, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్రప్రసాద్ గౌడ్, ఎస్టిమోర్చ అధికార ప్రతినిధి చెరుకూరి సతీష్ ,పార్లమెంటు కన్వీనర్ ముస్కు శ్రీనివాస్ రెడ్డి, మునిశెట్టి రామ్మోహన్, నిడదవోలు నాగబాబు, సోషల్ మీడియా కన్వీనర్ సత్యనారాయణ, స్టేట్ మహిళ మెంబర్ ముక్కర కోటేశ్వరి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతీ రోజు ప్రజలకు మంచినీటి

# సరఫరా చేయాలి

- ఏమి పట్టనట్లు తప్పించుకు తిరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే
- ఈ సమస్యపై అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించిన పాపాన పోలేదు
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్
- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో నిరసన



**శామ్, మే 02(కెరటం ప్రతినిధి)**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో గత తొమ్మిది రోజులుగా కిన్నెరసాని మంచినీరు రాక ప్రజలు అల్లాడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే తనకు ఏమి పట్టనట్లు తప్పించుకు తిరుగుతున్నరని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. మంగళవారం నియోజకవర్గంలో ఈ సమస్యను పరిష్కరించాలనే డిమాండ్ చేస్తూ బస్టాండు సమీపంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో త్రాగునీరు రాక స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటి వరకు ఈ సమస్యపై అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించిన పాపాన పోలేదని మండిపడ్డారు. వేసవికాలం కావడంతో తాగునీరు సరఫరా కాక ఇంటిల్లిపాది నరకయాతన పడుతున్నారని వివరించారు. ప్రతీ ఏడాది మరమ్మతులు, నూతన పైపులు బిగిస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని ఇందు కోసం భారీ ఎత్తున నిధులు కేటాయి స్తున్నారని.. మరీ ఇంత ప్రజాధనాన్ని ఎక్కడికి మళ్ళిస్తున్నారని నిలదీశారు. ఎన్నికల సమయంలో మాత్రం ఊకదంపుడు ప్రచారం చేస్తూ మాయమాటలు చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక కనీస సదుపాయాలు కల్పించడంలో విఫలమవుతున్నారని ఆరోపించారు. వెంటనే ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య పరిష్కారించాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయి,మాలోత్ వీరు నాయక్, ఇస్లావత్ కల్యాణి, నిర్మల, వైశాలి, శంభవి తదితరులు పాల్గొన్నారు.





## బయ్యారం మండల సోషల్ మీడియా ఇన్చార్జిగా బచ్చలి సాయికుమార్

**శామ్, మే 02(కెరటం ప్రతినిధి)**

బయ్యారం మండల కేంద్రంలో బీఎస్పీ పార్టీ బయ్యారం మండల అధ్యక్షులు కొత్త వినయ్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఇల్లెందు నియోజకవర్గం అధ్యక్షులు బాదావత్ ప్రతాప్ విచ్చేసి బయ్యారం మండలం బచ్చలి సాయికుమార్‌ను బయ్యారం మండల సోషల్ మీడియా ఇన్చార్జిగా నియమిస్తూ వినతి పత్రం అందించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ బీఎస్పీ బహుజనుల అభ్యున్నతి అభివృద్ధి కొరకు పాటుపడే పార్టీ అని అన్నారు. బీఎస్పీ అధికారంలో వస్తే రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కొరకు పనిచేస్తుందన్నారు. రాబోయే కాలంలో బహుజన రాజ్యం వచ్చి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇల్లందు గడ్డమీద నీరజెండా ఎగురుతుందని చెప్పారు. భోజన సిద్ధాంతము నచ్చే బయ్యారం యువకులు పార్టీలో రావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. సాయికుమార్‌ని యమించడం చాలా సంతోషమన్నారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పార్టీని ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ గార్ల మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిప్పలపల్లి శ్రీనివాసరావు, మండల నాయకులు నరేష్, వాసు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

**శామ్, మే 02(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెంలోని సీఈఆర్ క్లబ్‌లో నూతనంగా నిర్మించిన బాస్కెట్ బాల్ కోర్టును డైరెక్టర్ పా, ఫైనాన్స్ ఎన్.బలరాం, ఐఆర్ఎస్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలు విద్యార్జనతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి మరియు ఆరోగ్యంగా ఉండటానికి ఎంతగానో దోహద పడతాయని తెలిపారు. సింగరేణి సంస్థ సమీప ప్రాంత పిల్లల కోసం ఏర్పాటు చేసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఎంతో మంచి కార్యక్రమం అని, మనం ఆడే క్రీడల వల్ల ఆరోగ్యం మెరుగు పడుతుంది అని, క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి చక్కగా ఉపకరిస్తాయని అంతే కాకుండా వివిధ అడ్మిషన్ టెస్ట్ లు, ఉద్యోగ అవకాశాలకు సంబంధించి కూడా క్రీడాకారులకు రిజర్వేషన్ ఉంటుంది అని వివరించారు. కాబట్టి పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతన బాస్కెట్ బాల్ కోర్టు మరియు వేసవి శిక్షణ కోసం కృషి చేస్తున్న జీఎంలు బసవయ్య, కుమార్ రెడ్డిలకు అభినందనలు తెలియజేశారు.





ఈ కార్యక్రమంలో పర్సనల్ జనరల్ మేనేజర్లు కె.బసవయ్య, కుమార్ రెడ్డి, జిఎం సివిల్ సూర్య నారాయణ, డీజీఎంలు కె.శ్రీనివాస రావు, ధనపాల్ శ్రీనివాస్, డీవైఎస్ఈ సివిల్ రవి, డివైపిఎం గట్టు స్వామి, టిబిజికెఎస్ ప్రతినిధి జే.బి.మోహన్, పాస్ నెట్, సుందర్ రాజ్, కెఆర్ఎల్ రెడ్డి, ఇజాజ్ షరీఫ్, ఉద్యోగులు, అధికారులు, శిక్షణ కోసం వచ్చిన పిల్లలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెయిన్ హాస్పిటల్‌లో డైరెక్టర్ పా ఆకస్మిక తనిఖీ

**శామ్, మే 02(కెరటం ప్రతినిధి)**

సింగరేణి సంస్థ డైరెక్టర్(పా) ఎన్ బలరాం మెయిన్ హాస్పిటల్ వార్డులను, మెడికల్ స్టోర్‌ను సందర్శించారు. అత్యవసరమైన మందుల నిలువ అంశంపై ఆయన ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. అదేవిధంగా భూగర్భ గనిలో జరిగిన ప్రమాదంలో గాయపడిన సింగరేణి ఉద్యోగిని 6 నెలల పాటు సర్ఫేస్‌లో డ్యూటీ ఇవ్వాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్‌ను ఆదేశించారు. అనంతరం వార్డుల పరిశీలనలో భాగంగా హాస్పటల్ సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని డైరెక్టర్(పా) ఎన్.బలరాం హెచ్చరించారు. సమయానికి విధులకు హాజరు కాని 20 మందికి హెచ్చరికలు జారీ చేయాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్ బి.వెంకటేశ్వరరావును ఆదేశించారు. అదే విధంగా ఆసుపత్రి కాంటీన్‌లో ఆహార పదార్థాల రుచి, నాణ్యత, పరిశుభ్రత మొదలగు విషయాలను పరిశీలించి ఆరా తీశారు. విధి నిర్వహణలో వార్డుల పరిశీలనలో భాగంగా చికిత్స పొందుతున్న ఉద్యోగులు/ డిపెండెంట్‌లను పలకరించి వారికి ఉన్న ఇబ్బందులను తెలుసుకున్నారు. వార్డలలోని పేషెంట్‌ల స్థితిగతుల గురించి వారికి అందిస్తున్న చికిత్స గురించి చీఫ్ మెడికల్ ఆఫీసర్, ఏసీఎంవో ద్వారా తెలుసుకున్నారు. ఆసుపత్రి సిబ్బంది నుండి వివిధ సౌకర్యాలు, పరీక్షలకు సంబంధించిన వివరాలు వాటి సమయాలు అడిగి తెలుసుకున్నారు. సమయానికి రాకపోవడం, విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పర్యటనలో ఆయనతో చీఫ్ మెడికల్ ఆఫీసర్ బి.వెంకటేశ్వర రావు, ఏసీఎంవో విక్టర్ వందనం, మరొక ఏసీఎంవో సుజాత, సీనియర్ పివో మండల శ్రీనివాస్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బి.హనుమంతరావు, డీజీఎం సివిల్ రాజశేఖర్, ఇతర వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.









## బీఎస్పీ తెలంగాణ భరోసా సభ

# గోడపత్రిక ఆవిష్కరణ

**శామ్, మే 02(కెరటం ప్రతినిధి)**

గార్ల మండల కేంద్రంలో అసమానతల, అణచివేతల దొరల పాలన నుండి విముక్తి, బహుజన రాజ్యాధికారం కొరకు తెలంగాణ భరోసా సభ మే 7వ తారీఖున విద్యార్థి అమరుల ప్రాంగణం, సరూర్ నగర్ హైదరాబాదులో నిర్వహిస్తున్నారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ జి కుమారి మాయావతి వస్తున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అజ్మీర వెంకన్న ఆధ్వర్యంలో, ముఖ్య అతిథిగా బాదావత్ ప్రతాప్ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు చేతుల మీదుగా గోడ పుత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాదావత్ ప్రతాప్ మాట్లాడుతూ ఇది బహుజనుల ఆత్మగౌరవ సభ అని అన్నారు. ఎస్టి, ఎస్సి ,బిసి మత మైనారిటీలు మరియు అగ్రవర్ణాలలోని పేదలు అందరూ బహుజనులే. బహుజనుల రాజ్యం వచ్చినప్పుడు మన బ్రతుకులు మారుతాయి అన్నారు. మండల ప్రజలు పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. రాబోయే రోజులు బహుజన రాజ్యం వచ్చి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిప్పలపల్లి శ్రీనివాసరావు, బిఎస్పి పార్టీ గార్ల మండల నాయకులు సాయి, నరేష్, రామ్ ప్రసాద్ వాసు తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే వనమాను కలిసిన శ్రమశక్తి అవార్డు గ్రహీత కాపు కృష్ణ

**శామ్, మే 02(కెరటం ప్రతినిధి)**

టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ మేడే సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో శ్రమశక్తి అవార్డు తీసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని కాపు కృష్ణ ,కాపుసీతాలక్ష్మి శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వనమా వెంకటేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికులకు ఎప్పటికీ అందుబాటులో ఉండి వారి సమస్యని మీ సమస్యగా గుర్తించి పరిష్కరించాలని చెప్పడం జరిగింది. వీరి వెంట టిబిజికెఎస్ నాయకులు తిరుపతి రావు,సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, జపాల్, నరేష్, బీఆర్ఎస్ నాయకులు ఎంఏ రజాక్ ఉన్నారు.

